# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

శుక్రవారం | 5 జనవరి 2024 | పేజీలు 8


### దిన్నుపాటివారి పల్లి హరిజనవాడకు స్మశాన స్థలం కేటాయించినా

## అభివృద్ధి చేయని జాతీయ గ్రామీణ ఉపాధి అధికారులు

**కల్లూరు మేజర్ న్యూస్ :** పుంగునూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లి రెవిన్యూ గ్రామం దిన్నుపాటివారి పల్లి హరిజనవాడకు మండల రెవెన్యూ అధికారులు కేటాయించిన స్మశాన వాటిక గుట్ట స్థలాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అధికారులను స్మశాన వాటిక స్థలాన్ని చదును చేసి గ్రామస్తులకు అప్పగించాలని అధికారులను ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా పులిచెర్ల తాసిల్దార్ శేషగిరిరావును స్మశాన వాటిక స్థలం పైన వివరణ కోరగా దిన్నేపాటి వారి పల్లె హరిజనవాడకు స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరిగిందని ఎంపీడీవో, ఎన్ఆర్ఈజీఎస్ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా అభివృద్ధి చేయవలసి ఉన్నదని అన్నారు. స్మశాన వాటికకు కేటాయించిన స్థలానికి రెవిన్యూ సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులైన తమ గ్రామానికి కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రస్తుతం గ్రామంలో 130 కుటుంబాలు నివాసం ఉంటున్నారని, గ్రామంలో మరణిస్తే వారు పొలాల నందు దహన సంస్కారాలు నిర్వహించడం జరుగుతున్నదని గ్రామస్తులు వాపోతున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారుల ను ఆదేశించినప్పుడు గ్రామానికి అధికారులు వచ్చి ఒక బోర్డు పెట్టి ఫోటో తీసుకొని వెళ్లారు తప్ప పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలకు మూడు వేలు పింఛన్ ఇస్తున్న

# ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

గత 5 సం.ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.83,556 కోట్లు పెన్షన్‌ల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఒకటవ తేదిన పెన్షన్ దారుల ఇంటి తలుపు తట్టి వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేసే వారన్నారు. పేదవారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగిస్తున్నారన్నారు. పాడి రైతులను ఆదుకునే విధంగా పాల మద్ధతు ధరను పెంచడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు సేవలందించడానికి మంత్రి స్థాయి నుండి క్రింది స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నామన్నారు. జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల కష్టం విన్నాను, నేను ఉన్నాను అని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 66 లక్షల సామాజిక పింఛన్ లను మంజూరు చేసి నెలకు దాదాపు రూ.1,200 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. గతంలో పింఛన్ కొరకు అర్హతగా ఉన్న 65 సం.ల వయసును 60 సం. లకు తగ్గించి పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు అమ్మఒడి, వై. యస్. ఆర్ ఆసరా, వై. యస్. ఆర్ చేయూత, జగనన్న తోడు, సున్నా వడ్డీ, విద్యా కానుక, రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు.

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాల అమలు
- రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో వై ఎస్సార్ పింఛన్ల పంపిణీ కానుక జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి ముఖ్య అతిథులుగా విచ్చేయగా జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్, చిత్తూరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మిగతా 2 లో

- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఆర్కేరోజా





### ముఖ్యమంత్రిగా ఉంటే మీ బిడ్డ

## ముఖ్యమంత్రి అయినట్లే



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి మాట తప్పడు, మడమ తిప్పడు అని మరో సారి ఆయన నిరూపించుకున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. గురువారం పెంచిన 3000 రూపాయల పింఛన్లను లబ్ధిదారులకు మున్సిపల్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో అందించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ జగనన్న మాటిస్తే దానికి తిరుగులేదన్నారు. జగనన్నకు అవ్వాతాతలపై ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. మహానేత వైఎస్సార్ పాలనలోనే అర్హులందరికీ వితంతు, వృద్ధ్యాప్య, వికలాంగ పింఛన్లు ఇవ్వడం ప్రారంభమైం మిగతా 2 లో

- నేలకూలుతున్న పాడిపశువులు
- పశు వైద్యులు దిక్కులేదు
- పట్టించుకోనే వారు లేరు
- గోపాల మిత్ర నిర్లక్ష్యం
- మూడు ఆవులు మరణం
- పాలకుల తీరుపై పాడి రైతుల ఆగ్రహం

వివరాలు 2లో

## విజృంభిస్తున్న విష జ్వరాలు



### షర్మిలతో

### కాంగ్రెస్‌కి రాష్ట్రంలో

# పూర్వవైభం

- 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖాయం
- అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొడుతోన్న కాంగ్రెస్ నేతలు



అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొడుతోన్న కాంగ్రెస్ నేతలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామమని, దీంతో ఏపీలో కాంగ్రెస్ కి పూర్వ వైభవం రావడం ఖాయమని, 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ధీమా వ్యక్తం చేశారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడంతో క్యాడర్ ఉత్సాహంగా పనిచేసి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ మిగతా 2 లో



### నీటిలో మునిగి నిరసన తెలుపుతున్న

# అంగన్వాడి కార్యకర్తలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండల కార్యాలయం ఆవరణలో 24 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడిల నిరవధిక సమ్మెలో భాగంగా పద్మ సరస్సు గ్రామం చెరువు లోని నీళ్లలో దిగి రోజులు గడుస్తున్న జీతభత్యాలు లేకున్నా ప్రభుత్వాన్ని నమ్మి నిండా మునిగిపోయామని విధుల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరింపులకు వెనకడిగేయమని అంటూ కనీస వేతనం 26,000 ఇవ్వాలి, గ్రాడ్యుటి అమలు చేయాలి, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ గోవిందయ్య ఏపీ టి ఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌లు మద్దతు తెలిపారు. మూడు మండలాలు చెందిన అంగన్వాడీ కార్యకర్తల పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలకు మూడు వేలు పింఛన్ ఇస్తున్న

# ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు రూ.3 వేలు పింఛన్ అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 08 వరకు పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో 99.5 శాతం నెరవేర్చారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హుల బ్యాంక్ ఖాతాలకు నగదును నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. పేదరికాన్ని మాత్రమే అర్హతగా నిర్ణయించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గత 5 సం.ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.83,556 కోట్లు పెన్షన్‌ల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఒకటవ తేదిన పెన్షన్ దారుల ఇంటి తలుపు తట్టి వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేసే వారన్నారు. పేదవారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగిస్తున్నారన్నారు. పాడి రైతులను ఆదుకునే విధంగా పాల మద్ధతు ధరను పెంచడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు సేవలందించడానికి మంత్రి స్థాయి నుండి క్రింది స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నామన్నారు. జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల కష్టం విన్నాను, నేను ఉన్నాను అని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 66 లక్షల సామాజిక పింఛన్ లను మంజూరు చేసి నెలకు దాదాపు రూ.1,200 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. గతంలో పింఛన్ కొరకు అర్హతగా ఉన్న 65 సం.ల వయసును 60 సం. లకు తగ్గించి పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు అమ్మఒడి, వై. యస్. ఆర్ ఆసరా, వై. యస్. ఆర్ చేయూత, జగనన్న తోడు, సున్నా వడ్డీ, విద్యా కానుక, రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడంలో భాగంగా నాడు-నేడు క్రింద బడులను అభివృద్ధి చేసుకున్నామని, ఇంగ్లీష్ మీడియం విద్యా భోధన, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఉన్న ట్యాబ్ ల పంపిణీ, విదేశీ విద్యా దీవెన అందిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఫ్యామిలీ ఫిజిషియన్ పద్ధతి ప్రవేశపెట్టడం, వై. యస్. ఆర్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్ క్రింద ప్రతి సంవత్సరం పెంచుతూ ఈ సంవత్సరం రూ.3 వేలు అందించడం జరుగుతున్నదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో పెన్షన్ కానుకకు ఒక గొప్ప స్థానం ఉందన్నారు. ఈ ఆర్థిక సహాయం వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులు, వితంతువులకు, కళాకారులు మొదలగు వారికి వారి వైద్య అవసరాలకు, రోజువారీ అవసరాలకు ఉపయోగపడతాయన్నారు. సచివాలయాల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ

## మొదటి పేజీ తరువాయి

పెన్షన్ లు మంజూరు చేసి వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ లు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. మండల స్థాయిలో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము లో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బి.సురేష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్ పర్సన్ శైలజా రెడ్డి, జెడ్పీ సిఈఓ ప్రభాకర రెడ్డి, డి ఆర్డి ఎ, మెప్మా పిడి లు తులసి, రాధమ్మ, నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్లు చంద్ర శేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, సహాయ కమిషన్ గోవర్ధన్, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా ఉంటే మీ బిడ్డ

# ముఖ్యమంత్రి అయినట్లే

దన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటిల పేరుతో అర్హులు సగం మందికి పెన్షన్స్ తీసేశారని విమర్శించారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగనన్న సచివాలయ, వాలంటరీ వ్యవస్థను తీసుకు వచ్చి అవినీతి లేకుండా మీకు పెన్షన్ ఇస్తున్నారన్నారు. చంద్రబాబు 39 లక్షల మందికి రూ. వెయ్యి పెన్షన్ ఇచ్చేవారని, అందుకు 400 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యేదన్నారు. జగనన్న ఇచ్చిన హామీని చూసి ఎన్నికల ముందు మాత్రమే రూ.2వేలు పెన్షన్ అందించారన్నారు. అయితే జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక 66.34 లక్షల మందికి 1,968 కోట్ల రుపాయలు పెన్షన్‌గా అందిస్తున్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్ట్‌ల వరకు బీజేపీ నుంచి టీడీపీ వరకు, ఏపీ నుంచి యూపీ వరకు ఎంతో మంది నాయకులు పాలించారని ఎవ్వరూ రూ.3వేలు పెన్షన్ ఇవ్వలేదన్నారు.

**చంద్రబాబు పాలనలో చనిపోతేనే నూతన పెన్షన్**

చంద్రబాబు పాలనలో చనిపోతేనే నూతన పెన్షన్ మంజూరయ్యేదని మంత్రి ఆర్కేరోజా అన్నారు. అలా పెన్షన్ ఇవ్వాలన్నా జన్మభూమి కమిటీల సిఫారసు కావాలన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఎన్నికలు రావడంతో చంద్రబాబు నాయుడు హామీలు గుప్పించడానికి వస్తున్నారని ఆయన హామీలన్నీ నీటిపై రాతలే అని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్నికలప్పుడు లెక్కలేనన్ని హామీలు ఇచ్చేసి ఎన్నికలు అయ్యాక బోర్డు తిప్పేయడం ఆయనకు అలవాటే అన్నారు. 2014 ఎన్నికల్లో ఇలాగే ఆయన రాష్ట్రప్రజలను ఏమార్చారన్నారు. పంటలను అమెరికాలో అమ్మడానికి ఎయిర్ పోర్ట్ కట్టిస్తానని కుప్పంలో చంద్రబాబు హామీ ఇవ్వడం చూస్తుంటే ఈ ఎన్నికల్లో అబద్దాలు ఏస్థాయిలో చెప్పదలచుకున్నారో అర్థమౌతోందన్నారు. ఇన్నేళ్లు కుప్పం నుంచి గెలిచి ముఖ్యమంత్రిగా ఉండి ఆ ప్రాంతానికి నీళ్లు ఇవ్వలేని వ్యక్తి, మున్సిపాలిటీగా మార్చలేని వ్యక్తి, డివిజన్ తెప్పించలేని వ్యక్తి ఏర్‌పోర్టు తెప్పిస్తాననడం హాస్యాస్పదం అన్నారు. నియోజకవర్గ పరిధిలో తిరుపతి జిల్లాకు మాత్రమే 2,74,894 పెన్షన్లు అందిస్తున్నామన్నారు. రూ.81.93 కోట్లు పెన్షన్ అందిస్తున్నామన్నారు. గతంలో ఇచ్చేదానికన్నా రెండింతలు ఇస్తున్నామన్నారు. ఒక్క పూత్తూరు మున్సిపాలిటీకి మాత్రమే 5,932 మందికి పెన్షన్, వీడో పెన్షన్, ఒంటరి మహిళ, వీవర్స్, ఫిషరీస్, డిఎంహెచ్వో, డప్పు కళాకారులు, అభయహస్తం పెన్షన్ ద్వారా రూపాయి.01 కోట్ల 79లక్షల 41 వేల 5 వందల రూపాయలనులి అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పిడి, స్పెషల్ ఆఫీసర్, కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు స్టేట్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వైఎస్‌ఆర్సిపి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

షర్మిలతో కాంగ్రెస్‌కి రాష్ట్రంలో

# పూర్వవైభం

గురువారం అలిపిరి వద్ద శ్రీవెంకటేశ్వర స్వామి పాదాల చెంత ఆ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ చిత్తూరు శివశంకర్ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి శ్రీవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా గౌడపేర చిట్టిబాబు విలేకరులతో మాట్లాడుతూ మొన్న కర్ణాటక నిన్న తెలంగాణ, నేడు 2024 ఎన్నికల్లో ఏపీలో సైతం అధికారంలోకి వచ్చి తీరుతుందని జోస్యం చెప్పారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయాలకు విరుద్ధంగా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు. తండ్రికి తగ్గ తనయుడిగా కాకుండా తన స్వలాభం కోసం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. నేడు ఆంధ్ర రాష్ట్రం ఆందోళనలతో అట్టుడుకడం జగన్ అసమర్ధ పాలనకు నిదర్శన మన్నారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి దూసుకు వెళుతోందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తున్న ఆయన నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవాన్ని నిలుపు కుంటుందనడంలో సందేహం లేదన్నారు. ఇదే సమయంలో వైఎస్ షర్మిల రాకతో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని వైసీపీ పునాదులు కదులుతాయన్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు షర్మిలతో పాటుగా కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీకి ఇక భవిష్యత్తు లేదన్న పార్టీల నాయకులు ఇప్పుడు ఏమి తోచని పరిస్థితిలో పడ్డారని అన్నారు. షర్మిల రాక ఏపీలో కాంగ్రెస్ బలోపేతం కావడానికి దోహదం చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు, నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వై సుబ్రహ్మణ్యం, సోమశేఖర్, ధనుంజయ్ సత్యమూర్తి, వెంకటరామయ్య, యువజన జిల్లా విభాగం అధ్యక్షుడు ప్రేమ సాగర్ అలాగే వెంకటరామయ్య పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు

**-నేలకూలుతున్న పాడిపశువులు**

**వి.కోట మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో విష జ్వరాలు విజృంబిస్తున్నాయి.పాడి పశువుల పాలిట శాపంగా మారాయి.లక్షల రూపాయలు ఇచ్చి కొనుగోలు చేసిన మేలు జాతి పాడి సంపద నేలకూలుతోంది...వి.కోట పాల ఉత్పత్తిలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంది.పాడి పశువులే జీవనాధారంగా రైతులు జీవిస్తున్నారు.18 గ్రామపంచాయతీలు 25 సచివాలయాలు 22 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి.సుమారు 30 వేలకు పైగా పాడి రైతులు ఉన్నారు.75 వేలకు పైగా పాడిపశువులు ఉన్నాయి. పాడి రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం 3 పశు వైద్యశాలలను నెలకొల్పింది.వి.కోట మండల కేంద్రంగా సహాయ సంచాలకులను నియమించింది.ఒక సంవత్సర కాలంగా పశు వైద్యుల కొరత ఏర్పడింది.2022లో సాధారణ బదిలీలలో భాగంగా గోనమాకులపల్లి, ఎస్.బండపల్లి,వి.కోట పశువైద్యశాలలకు పశువైద్యులను కేటాయించారు. వి.కోట,బైరెడ్డిపల్లి మండలాలకు వి.కోట కేంద్రంగా సహాయ సంచాలకులను నియమించారు.అయితే రాజకీయ పలుకుబడితో వైద్యులు వైద్యశాలలో అడుగుపెట్టకుండానే కోరినచోట బదిలీ ఉత్తర్వులు తీసుకొని వెళ్ళిపోయారు. దీంతో మండలంలో పాడి పశువులకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు దిక్కు లేకపోయారు.వున్న పశు వైద్య సంచాలకులు నెలలో ఒకటి, రెండు సార్లు తప్ప కార్యాలయం వైపు కన్నెత్తి చూడరు.దీంతో పాడి రైతులను పట్టించుకోని నాధుడే లేకపోయాడు.ఇటీవల ఎస్.బండపల్లి పశువైద్యశాలకు వైద్యురాలని కేటాయించారు.ముదరందొడ్డి, గోనమాకులపల్లికి బైరెడ్డిపల్లి వైద్యులను ఇన్చార్జిలుగా నియమించారు.ఏరోజు ఆ వైద్యులు పశువైద్యశాలలో విధులు నిర్వర్తించిన దాఖలాలు లేవు.పాడి రైతులు బ్యాంక్ రుణాల కోసం, సిబ్బంది సంతకాల కోసం బైరెడ్డిపల్లి పశు వైద్యుల వద్దకి వెళ్లి ధ్రువీకరించుకోవాల్సిన దుస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.బండపల్లి వైద్యశాలకు వైద్యులు కొత్తగా రావడంతో వైద్య సేవలపై అవగాహన లేదు.గోపాల మిత్రులది హావా నడుస్తోంది.ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు.అందిన కాటికి దోచుకుంటున్నారు.మిడిమిడి జ్ఞానంతో వారందించే వైద్య సేవలకు వేల రూపాయలు గుంజుకుంటున్నారు.పశువును రక్షించుకోవాలన్న తపనతో పాడి రైతులు ఏమీ చేయలేని దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో బోడిగుట్లపల్లి గ్రామపంచాయతీ దొడ్డిపల్లి గ్రామంలో మూడు రోజులుగా 5 పశువులకు పైగా మృత్యు వాతపడ్డాయి. వైద్య సేవలకు గోపాలమిత్రాలు స్పందించకపోవడంతో పశువులను పోగొట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.పశు సంవర్ధక శాఖపై ఇప్పటిదాకా ఏ అధికారి, ప్రజా ప్రతినిధి ఓ సమీక్ష కూడా నిర్వహించలేదంటే ఇటు పాలకులకు వైద్యాధికారులకు పాడి రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధితో బోధపడుతోంది.పశువైద్యుల లేని కొరత తీవ్రంగా వేధిస్తోంది. కొసమెరుపేమంటే జిల్లా పరిషత్ చైర్మన్..మరోపక్క పలమనేరు శాసనసభ్యులు వి.కోట మండలానికి చెందిన వారైనా ఫలితం లేకపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాలకులు పట్టించుకోకపోవడంతో పాడి సంపద కోల్పోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి పాడి రైతులకు వైద్య సేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న గోపాల మిత్రులు,పశువైద్యులపై చర్యలు తీసుకోనీ,పశువైద్యులను కేటాయించాలని వారు కోరుతున్నారు.

# మామిడి పంటకు తెగుళ్ళు నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టండి!

**- మామిడి రైతులకు సూచన**

**- జిల్లా ఉద్యాన అధికారి మధు సూధన్ రెడ్డి**



**ఐరాల, మేజర్ న్యూస్:**

మామిడి పంట తెగుళ్ళు ఆశించకుండా మామిడి రైతులు ముందు జాగ్రత్తగా సకాలంలో మామిడి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని చిత్తూరు జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి మామిడి రైతులకు సహాలు సూచనలు ఇచ్చారు.ఐరాల మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దేవేంద్ర రెడ్డి అధ్యక్షతన ఐరాల మండల మామిడి రైతులకు మండలంలోని కామినాయణపల్లి రైతు భరోసా కేంద్రంలో మామిడి పంట తెగుళ్ళు నివారించడం పై మండల ఉద్యాన శాఖ వారు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఉద్యాన అధికారి మధు సూధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్‌లో మామిడి రైతులు ఆచరించవలసిన సస్యరక్షణ చర్యలు లలోభాగంగా మామిడి పంటలో ప్రధానంగా తేనే మంచు,తామర, పండు ఈగ వంటి తెగుళ్ళు నివారణకు మామిడి రైతులు వినియోగించే మందులు, మామిడి పంటకు విడతులు వారిగా పిచి కారీ చేసే పురుగు నివారణ మందులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మామిడి రైతులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా డాక్టర్ వై ఎస్ ఆర్ విశ్వ విద్యాలయ శాస్త్ర వేత్త డాక్టర్ శేష కిరణ్ మాట్లాడుతూ మామిడి పంటలకు ముఖ్యంగా ఆంత్రోక్నోస్,బూడిద వంటి తెగుళ్ళు నివారణ కోసం మామిడి రైతులు వినియోగించాల్సిన మందులు గురించి మామిడి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉద్యాన అధికారి సాగరిక, ఐరాల మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన సహాయకులు రామ చైతన్య, కావేరి,మురళి కృష్ణ, రైతు మిత్ర నందకుమార్ లతోపాటు ఐరాల మండలంలోని పలువురు మామిడి రైతులు పాల్గొన్నారు.

### వంద రోజులు కష్టపడితే

# మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి



**కుప్పం, మేజర్ న్యూస్:**

జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే మన ప్రాంతం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ లోని వాలంటీర్లతో మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ, తాత, అక్క ,చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 2000 నుండి 3 వేలకు పెంచడం జరిగింది అన్నారు. ఈ 3000 ఇచ్చే పెన్షన్ కార్యక్రమం కుప్పం మున్సిపాలిటీలో ఏవిధంగా జరుపుకోవాలని దిశా నిర్దేశం చేశారు. కుప్పం మున్సిపాలిటీలో సుమారు 4300 పెన్షన్ల కు గాను రెండు కోట్లు రూపాయిలు కుప్పం మున్సిపాలిటీ పెన్షన్లు రూపంలో ఇవ్వడం జరుగుతుంది. ఇటువంటి గొప్పమనసున్న మహెూన్నత వ్యక్తి సీఎం జగన్ ఇటువంటి గొప్ప వ్యక్తిని ఎల్లవేళలా ఆదరించాలని తెలిపారు. అదే విధంగా కుప్పం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ భరత్‌ని మనమందరం కలిసికట్టుగా ఈ వంద రోజులు కష్టపడి మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రికీ, పెద్దిరెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండో వైస్ చైర్మన్ ఆఫీజ్ ,వార్డ్ కౌన్సిలర్లు రంగన్న, అరవింద్, నాగరాజు, రవి, సయ్యద్ అలీ, రాజకుమార్, గణపతి,ఎం. ఆర్. సురేష్, 5 వ వార్డు ఇంచార్జ్ సిపి మనోహర్, కో కన్వీనర్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### సోమేశ్వర ఆలయానికి విరాళం అందించిన జడ్పిటిసి శ్రీనివాసులు

**శాంతిపురం మేజర్ న్యూస్**



శాంతిపురం మండల పరిధిలోని అబకలదొడ్డిలో వున్న సుమారు 300 సంవత్సరాల చరిత్ర గల శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయానికి శాంతిపురం మండల జడ్పీటీసీ శ్రీనివాసులు 51 వేల రూపాయలు తన వంతు విరాళంగా గ్రామ సర్పంచ్ చిన్నప్ప, వార్డు సభ్యులు కిరణ్ గ్రామ పెద్దలకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, రమేష్,సుధాకర్ రెడ్డి జడ్పిటిసి సహచర బృందం పాల్గొన్నారు.

### సోగడబల్ల వద్ద కంచెను ఢీకొని చుక్కలజింక మృతి

**శాంతిపురం మేజర్ న్యూస్**



మండల పరిధిలోని సోగడబల్ల ఎల్లమ్మ గుడి వద్ద పొలానికి వేసిన కంచను దాటటానికి ప్రయత్నించి కంచెను ఢీకొని చుక్కల జింక అదే ప్రదేశంలో మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న అటవీశాఖ సిబ్బందికి ఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన చుక్కలజింకను పరిశీలించి జింక సుమారుగా 75 కిలోలు ఉండవచ్చునని పూర్తిగా మృతికి గల కారణాలు తెలియడానికి పోస్టుమార్టం నిమిత్తం తీసుకువెళ్లారు.

# ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



జాతీయ అంధుల సమాఖ్య తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలాజీ కాలనీలోని ఏపీ ఎన్జీవో హెూంలో బ్రెయిల్ 215వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిా బ్రెయిల్ చరిత్రను, టెన్సస్ ప్రగతి నివేదికను 2015 నుంచి 2028 వరకు సాధించిన విజయాలను ఎన్.ఎస్.బి సమన్వయకర్త డి.విజయశేఖర్ రెడ్డి, కార్యదర్శి డి.శంకర్ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఫించన్ రూ.8000లకు పెంచి అందించడంతో పాటు ఇంటి స్థలాలు మంజూరు చేస్తోందని తెలిపారు. వికలాంగులకు ఫించను 3 నుంచి 5 వేలు వరకు పెంచడానికి ప్రభుత్వాన్ని కోరుతామని హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతులు శాఖ అధికారి ఏవై.శ్రీనివాసన్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించారు. గత మూడేళ్లుగా 60 బ్యాక్‌గ్ పోస్టులను భర్తీ చేసినట్లు తెలియజేశారు. పరిపాలన ఎస్పీ పి.వెంకటరావు మాట్లాడుతూ వికలాంగుల చట్టం -2016 గురించి వివరిస్తూ గ్రీవెన్స్ లో వికలాంగుల సమస్యలను తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. జాతీయ అంధుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఏపీ.రామసుబ్బయ్య మాట్లాడుతూ ఏపీ ఆర్టీసీలో బ్యాక్ లాగ్ పోస్టులు ఇంత వరకు భర్తీ చేయలేదని, వాటి భర్తీకోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ అంధుల సమాఖ్య తిరుపతి శాఖ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు సి.ధనంజయరెడ్డి, కె.రమణమ్మ, ఇ. లక్ష్మణరావు, ఎ.బాబు గౌడ్, కె.నాగరాజు గౌడ్, ఎస్వీయూ పాలక మండలి మాజీ సభ్యుడు మల్లారపు మధు, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ'కి ఇక 100 రోజులే...

### 80శాతం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు...

### అవిలాల పంచాయితీలో ఇన్ని సమస్యలా..?

### చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని"



**చంద్రగిరి, మేజర్ న్యూస్:**

వైసీపీ ప్రభుత్వానికి ఇక రోజులు దగ్గర పడ్డాయని, వారి అరాచక, అక్రమాలకు ఇక 100 రోజులే అని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో గద్దె దింపేందుకు 80 శాతం మంది ప్రజలు సిద్ధంగా ఉన్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెం టరీ అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయితీలో లి"మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ"లి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని టీడీపీ మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. వైసీపీ అసమర్థ పాలనలో విసిగిపోయిన రాష్ట్రంలోని 80శాతం మంది ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పులివర్తి నాని అన్నారు. ప్రతీ ఇంట్లో, ప్రతీ గ్రామంలో ప్రజలు మార్పును కోరుకుంటున్న తీరు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. తెలుగు తమ్ముళ్ళలో కసి, ప్రజల్లో టీడీపీపై ఆసక్తి రానున్న మార్పు సూచిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దొంగ ఓట్లు అధికంగా సృష్టించారని పులివర్తి నాని ఆరోపించారు. దొంగ, బోగస్ ఓట్లతో రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. దొంగ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. పక్కా ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. అవిలాల పంచాయితీ, అంబేద్కర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, కాలువలు, తాగునీరు నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పులివర్తి నాని అన్నారు. తెలుగుగంగ నీళ్లు, ఇంటి పట్టాలు మంజూరు చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొందరికి పట్టాలు మంజూరు చేసి మరికొందరికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు తెలుగుగంగకు అంతరాయం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

నేడు, రేపు అనగా శుక్ర, శనివారాలలో తిరుపతి నగరానికి నేటికీ అంతరాయం కలుగుతుందని నగర పలక సంస్థ కమిషనర్ హరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణి డ్యాం పైప్ లైన్ మైంటెనెన్స్‌లో భాగంగా శ్రీనివాస మంగాపురం రైల్వే క్రాసింగ్ వద్ద నూతనంగా వేసిన గ్రావిటీ పైప్ లైన్ కు ఇంటర్ కలెక్షన్ పనులు చేపడుతున్నారు. ఈ తరుణంలో తిరుపతి నగరానికి సంబంధించిన 25,28,32,36,30,34,35,36,38,27,28,32, 21వ వార్డుల్లో మంచినీటి సరఫరా కి అంతరాయం కలుగుతుందని కమిషనర్ తెలియజేశారు. అత్యవసర వార్డుల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. మంచినీటి సరఫరాకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. వాటర్ సప్లై కి 34,35,36,38 వార్డుల్లో ప్రజలు డిఈఈలు శ్రావణి 9849906680, మహేష్ -9949095227, రాజు -9849983061వార్డు నెం. 27,28,28, తేజేస్వని - 9618888019, వార్డు నెం. 25,28,32,36, 30 లను సంప్రదించాలని కమిషనర్ తెలియజేశారు.

### డయాలసిస్ పేషంట్లకు

# మందులు విరాళం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



స్విమ్స్ నెఫ్రాలజీ విభాగంలో డయాల సిస్ పేషెంట్లకు 20 వేలు విలువచేసే మందులను గురువారం విరాళంగా అందించారు. ఈ మేరకు దాత డాలర్స్ గ్రూప్స్ అధినేత సి. దివాకర్ రెడ్డి అందించిన మందులను ఎ.పి.స్టేట్ కిడ్నీ పేషంట్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకటరామయ్య తరపున స్విమ్స్ ఉపకులపతి ఆర్.వి.కుమార్ కి ఆయన ఛాంబర్ లో అందజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ ఉపకులపతి ఆర్.వి.కుమార్ డయాలసిస్ పేషంట్ల కొరకు విరాళంగా మందులను అందజేసిన దాతకు అభినందనలు తెలియజేశారు. పేద రోగుల కొరకు ఇటువంటి ఉచిత మందుల పంపిణీ అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డయాలసిస్ పేషెంట్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్ వి కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, చీఫ్ డయాలసిస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.డి.నాగరాజు, కె. భూపాల్, ఇతర వైద్యులు, కిడ్నీ పేషంట్స్ పాల్గొన్నారు.

### వన్నియ కుల క్షత్రియ సాధికార సమితి తరపున

# క్యాలెండర్ ఆవిష్కరణ



**గుడిపల్లి మేజర్ న్యూస్**

రాష్ట్ర వన్నియకుల క్షత్రియ రాష్ట్ర సాధికార సమితి తరపున 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గురువారం నాడు ఆవిష్కరించడం జరిగింది. గుడిపల్లి మండలం మాజీ ఎంపీపీ, రాష్ట్ర వన్యకుల క్షత్రియ కన్వీనర్ జి.ఎం.రాజు మరియు పలువురు ముఖ్య నేతలు విజయవాడ పార్టీ ఆఫీస్ నందు తమ ప్రియతమ నాయకుడు చంద్రబాబు నాయుడు ను కలిసి ఆయన చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం రాజు మాట్లాడుతూ కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం ఆనందంగా ఉందని, రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి కృషి చేసిన వారిలో చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని అలాంటి నాయకుడు తమ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం తమకు ఎంతో గర్వకారణమని ఆయన తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు కొల్లు రవీంద్ర ,రాజన్ పలువురు పాల్గొన్నట్లు జీ.ఎం రాజు తెలిపారు.



# పక్కాగా పారిశుద్ధ్య పనులు

**- క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించిన కమిషనర్ డా. జె అరుణ**



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు పక్కగా చేపట్టాలని, పారిశుద్ధ్య పరంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని నగర కమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ గురువారం ఉదయం పర్యవేక్షించారు. గాంధీ రోడ్డు కూడలి, చర్చి వీధి, పాత బస్టాండ్, కొండారెడ్డిపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చెత్త తరలించే వాహనాల డ్రైవర్లతో మాట్లాడారు. ఎక్కడ వ్యర్థాలు కనిపించకుండా తొలగించాలన్నారు. స్థానికంగా వ్యాపారస్తులు, దుకాణదారులతో మాట్లాడారు. ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేయవద్దని, చెత్త సేకరించే వాహనాలకు అందించి సహకరించాలన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రజారోగ్య విభాగం అధికారులతో సమీక్షించారు. వ్యర్థాల సేకరణ, రవాణాకు సంబంధించి ప్రత్యామ్నాయాలను ఉపయోగించుకోవాలన్నారు. రద్దీ ప్రాంతాలు, ప్రధానకూడళ్ళు, రహదారుల్లో ఎక్కడ వ్యర్థాలు కనిపించకుండా చూడా లన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పారిశుద్ధ్య పరంగా ఎక్కడ లోపాలు లేకుండా చూడాల న్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం పాల్గొన్నారు.

## తొట్ల వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎపిఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు,ఎస్సి నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న తొట్ల వెంకటేష్ ను ఎపిఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉందుర్తి సుబ్బారావు ఎపిఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, చిత్తూరు జిల్లా ,పూతలపట్టు ఎస్సి రిజర్వేడ్ అసెంబ్లీ టికెట్ వైఎస్ ర్ కాంగ్రెస్ పార్టీ ఆశిస్తున్న తొట్ల వెంకటేష్‌ని మర్యాద పూర్వకంగా కలసి,పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాసరి సువర్ణ రాజు మాట్లాడుతూ,మాదిగలు ఎక్కువగా ఉన్నా రాయలసీమ జిల్లాలో ఎస్సి రిజర్వేడ్ అసెంబ్లీ స్థానాలలో మాదిగలకు కేటాయించి,సామాజిక న్యాయం పాటించాలని కొరారన్నరు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఆర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మందా నాగ మల్లేశ్వరరావు,నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బాబు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నల్లమోతు సురేష్ ఏపీటీ ఎమ్మార్పిఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో రామకృష్ణాపురం పంచాయతీ

**- 20 లక్షల రూపాయలతో త్రాగునీటి ట్యాంక్ ఏర్పాటు**
**- 30 ఏళ్లుగా గ్రామానికి అందని విద్యుత్ సరఫరా ఏర్పాటు**
**- డిప్యూటీ సీఎం రుణపడి ఉంటాం.... తిమ్మరాజు కండ్రిగ గ్రామస్తులు**



**పెనుమూరు, మేజర్ న్యూస్:**

మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీలో పలు గ్రామాలు డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో అభివృద్ధి బాటలో పరుగుతీస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ అన్నారు. రామకృష్ణాపురం పంచాయతీ తిమ్మరాజు కండిగ గ్రామంలో 30 ఏళ్లగా అంధకారంలో ఉన్న తిమ్మరాజుకు కండ్రిగ గ్రామానికి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పర్యటించిన డిప్యూటీ సీఎం నారాయణ స్వామి గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారని మా గ్రామ ప్రజలు ఎల్లప్పుడు ఆయనకి రుణపడి ఉంటామని తిమ్మరాజు పల్లి గ్రామస్తులు అంటున్నారు. గత 30 ఏళ్లుగా ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ మా గ్రామంలో నెలకొన్న సమస్యలను పట్టించుకునే పాపాన పోలేదని, అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంతో గ్రామంలో పర్యటించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి గ్రామంలో త్రాగునీటి కోసం 20 లక్షల రూపాయల నిధులతో 35 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంకులు మంజూరు చేయడం, అలాగే 30 ఏండ్ల గా అంధకారంలో ఉన్న తమ గ్రామానికి సుమారు 15 విద్యుత్ స్తంభాల ను ఏర్పాటు చేసి గ్రామానికి విద్యుత్ సరఫరా అందించిన ఘనత కూడా డిప్యూటీ సీఎం నారాయణ సమితి దక్కిందన్నారు. ఇలా రామకృష్ణ పురం పంచాయతీలోని తిమ్మరాజు కండ్రిగ, యానాది కాలనీ, రాజయిండ్లు గ్రామాలను అభివృద్ధి బాట వేశారని వారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి రామకృష్ణాపురం పంచాయతీ గ్రామస్తులు రుణపడి ఉంటామని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అవినీతి లేని భారత నిర్మాణం కోసం

# యువత కంకణబద్ధులు కావాలి : సీసీఆర్

**- సీసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కాళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహణ**

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**



కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ (సీసీఆర్) ఆధ్వర్యంలో అవినీతి రహిత భారతదేశం అను అంశం పై వ్యాసరచన పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలనందు గురువారం ప్రిన్సిపాల్ పద్మావతి నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 19 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఆర్ జె ఎస్ గుత్తి త్యాగరాజు విద్యార్థులతో మాట్లాడుతూ సాధారణ ప్రజలు సైతం నేడు సమాజంలో అవినీతి చేత ఎదుర్కొంటున్న సమస్యలు,పడుతున్న కష్టాలు, ప్రతి రోజు కూడా వార్త పత్రికలు, మీడియా లో వస్తున్న అవినీతి అధికారుల బాగోతాలు,ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అధికారులు లంచం కోసం పేద ప్రజలను సైతం నానా రకాలుగా పెట్టె ఇబ్బందులు తొలగిపోవాలని ,అవినీతి లేని భారతదేశం చూడాలని ప్రతి ఒక్క విద్యార్థి కలలు కనాలని, భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం చెపినట్టు ఆ కలలు సాకారం చేసే దిశగా,లక్ష్యం వైపు ముందుకు సాగాలని,గ్రామ స్థాయినుండి,తరగతి గదుల మధ్య నుండే లక్ష్య సాధనకు సంకల్పం తీసుకోవాలి అని తెలిపారు. మనకెందుకు అనే ధోరణి వీడాలని,మన గ్రామాన్ని, మండలాన్ని,నియోజకవర్గంను,జిల్లా ను,రాష్ట్రము,దేశమును అవినీతి లేని భారత దేశంగా నిలిపెందుకు నేటి యువత కంకణబద్దులు కావాలని సూచించారు. సింగపూర్,జపాన్ లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని,మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు అవినీతి నిర్మూలన కోసం 14400 లాంటి టోల్ ఫ్రీ నెంబర్ లు,ఏసీబీ లాంటి సంస్థలు,వాటి ఫోన్ నెంబర్ లు, మెయిల్ ఐడి లు,వెబ్ సైట్ లాంటివి తెలియజేస్తున్నప్పటికి,ఎక్కువ శాతం ప్రజలు ఆ పని చేయలేక పోతున్నారు. అంటే ఈ సమాజన్ని అవినీతి పరులు ఎలా భయబ్రాంతులకు గురిచేస్తున్నారో గమనించాలి అన్నారు. అందువలన అవినీతిని తరిమి కొట్టెందుకు అడుగులు వేయాలని తెలిపారు. ప్రిన్సిపాల్ ని ఇటీవల వ్యాసరచన పోటీలకు అనుమతి కోరగా,అవకాశం ఇచ్చినందుకు ప్రిన్సిపాల్ పద్మావతి కు,కళాశాల సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులను గుత్తి త్యాగరాజు అభినందనలు తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా "అవినీతి అంతం-మన పంతం",లక్ష్యం వైపు అడుగులు వేసేందుకు సంసిద్ధం కావాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ

# అధికారంలోకి రావడం తథ్యం

**డాక్టర్ చింతామోహన్**



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురు కుప్పం మండలం కేంద్రంలోని సి ఆర్ కండిగ హరిజన వాడలో వెదురుకుప్పం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందు కూరి హుమేష్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాయని ఆయన అన్నారు ముఖ్యంగా దళిత గిరిజనుల పట్ల వివక్ష చూపుతూ వారికి చెందవలసిన సంక్షేమ పథకాలు పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షర్మిల పార్టీలో చేరడం శుభపరిణామమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, ఏపీసీసీ ఉపాధ్యక్షులు సోడెం నరసింహులు, జీడి నెల్లూరు అసెంబ్లీ కన్వీనర్ నారాయణ స్వామి పీసీసీ డెలిగేటు పరదేశి, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మని కృష్ణ, బుల్లెట్ రవి,కన్నన్, బండ్ల సుబ్బారాయులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కె. ధనలక్ష్మి, ఎస్. రాణి యాదవ్, చందురాణి,తులసీమణి బుజ్జిరెడ్డి ,పాలసముద్రం మండల అధ్యక్షుడు పుష్పరాజ్, పెనుమూరు మండల అధ్యక్షుడు నరసింహులు నాయుడు, ఇనాంకొత్తూరు మాజీ సర్పంచ్ గుండెకాయల బాబు, మొండివెంగనపల్లి సర్పంచ్ పోటుగారి లలితా భాస్కర్, ఓబీసీ నాయకులు జ్యోతి నాథ్, మునికృష్ణారెడ్డి, ఎన్. సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజవేలు తదితరులు పాల్గొన్నారు

## మమ్మురంగా హౌసింగ్ జియో ట్యాగింగ్ మేళా

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా తిరుపతి నగర పరిధిలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్టేజ్ అప్డేషన్ జియో ట్యాగింగ్ ప్రత్యేక మేళా అధికారుల బస్సులను గురువా రం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ కమిషనర్ హరిత వారి ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గత సంవత్సరంలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారులకు చిందేపల్లి, ఏం.కొత్తపల్లి, కల్లూరు, జి పాలెం, సూరప్ప కాసం లేఔట్లలో ఇంటి నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులకు మెగా అప్డేషన్ జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.లు, సెక్టోరల్ ఆఫీసర్లు, హౌసింగ్ అధికారులు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీని గురువారం టిటిడి పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి ఆయన నివాసంలో టీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు, టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ కార్యవర్గ సభ్యులు సి.సునీల్ కుమార్, రేఖ, కొప్పర్తి శివ, వంకీపురం పవన్, జల్లా శివ ప్రసాద్, గంట భరత్, ధరణి కుమార్, అశోక్ కుమార్, పెరుమాల్, విశ్వనాధం, చిన్ని, ప్రియవర్ధన్ బాబు, యుగంధర్ రెడ్డి, అంకయ్య, రవికుమార్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, రవి కుమార్, ఈశ్వర్, మస్తాన్ రావు, ఉమా, హర్ష, నాగరాజు, శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అందుల దినోత్సవం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



ప్రపంచ అందుల దినోత్సవం వేడుకలను కపిల్ తీర్థం సమీపంలోని ప్రభుత్వ అందుల శరణా లయంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అందులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అందుల కోసం సరికొత్త లిపిని కనిపెట్టి వారి జీవితాలకు వెలుగులను తీసుకువచ్చారని కొనియాడారు. బ్రెయిలీ లిపి ద్వారా అందులు నేడు చదవడం రాయడం నేర్చుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్నారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుని జయంతిని ప్రపంచ అందుల దినోత్సవం గా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సాటి వారికి సాయం చేయలేని వారే నిజమైన అధులని, చూపులేని వారు అందులు కారని, అన్నీ ఉండి కూడా ఎదుటివారికి సాయం చేయలేనివారు నిజమైన అంధులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాటిబండ మురళి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, ప్రభుత్వ అందుల శరణాలయ విద్యార్థులు చిట్టిబాబు, హరి, రవి, వినోద్ పాల్గొన్నారు

## మహిళా వర్సిటీ ఆచార్యులకు సావిత్రిబాయి పూలే అవార్డులు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీ వ ద్మా వ తి మహిళా విశ్వవిద్యాలయం లో వివిధ విభాగాలలో పని చేసే ఆచార్యులకు సావిత్రిబాయి పూలే అవార్డులు అందుకున్నారు. ఎస్వీ యూనివర్సిటీ అంబేద్కర్ స్టడీస్ ఆధ్వర్యంలో 193వ జయంతి సందర్భంగా వారికి సావిత్రిబాయి పూలే అవార్డు ను ప్రధానం చేశారు. గురువారం శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ భారతి ,ఎస్ వి యు రిజిస్టర్ ప్రొఫెసర్ హుస్సేన్, అవార్డు గ్రహీతలను సత్కరించి ప్రశంసా పత్రాలతో అభినందించారు. అవార్డు గ్రహీతలు ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ భారతి, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ప్రొఫెసర్ కాత్యాయని, బ్లార్డ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ టి సీతా కుమారి, సెరికల్చర్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ విజయకుమారి, హోమ్ సైన్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎం అరుణ, బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్స్ ప్రొఫెసర్ జోస్న, ఫార్మసీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ విద్యావతి అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. వీరు స్త్రీ విద్యకు, రీసెర్చ్ ఎక్స్టెన్షన్ ఆక్టివిటీస్ లో చేసిన కృషికి, అభివృద్ధికి ఈ అవార్డు లభించిందని వైస్ చాన్సలర్ ఆచార్య డి భారతి తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఆచార్యులను మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ భారతి, రిజిస్టర్ రజినీలు అభినందించారు.

## చంద్రబాబు కు
## శ్రీవారి ప్రసాదాలు అందజేసిన సింగంశెట్టి

**తిరుపతి, మేజర్ న్యూస్:**



విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు కు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేస్తూ ఎటువంటి అభివృద్ధి చేయకుండా పంచాయతీ నిధులను కూడా సొంత పథకాలకు వాడుకుని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులకుడా కాజేసిందని చంద్రబాబు నాయుడు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామపంచాయతీలు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని, సర్పంచులకు ఎంపిటిసిలకు అండగా ఉంటామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి పార్టీలకు అతీతంగా జడ్పిటిసిలు, సర్పంచులు ఎంపిటిసీలు పాల్గొన్నారు.

# ఐ.ఏ.ఎల్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ.ఏ.ఎల్) 2024 కోర్టు క్యాలెండర్, డైరీను తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. వెంకటకుమార్ గురువారం బార్ అసోసియేషన్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ ఐ.ఏ.ఎల్ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్ సౌజన్యంతో ఐ.ఏ.ఎల్ ఆంధ్రప్రదేశ్ శాఖతో డైరీలను, క్యాలెండర్‌ను రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్‌తో పాటు న్యాయవాదులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోపిచంద్, ప్రధాన కార్యదర్శి ఎమ్.మురళి, మహిళ కార్యదర్శి కోట మల్లీశ్వరి, ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వై.భాస్కరుడు, రాజమణిక్యం, ఉషాకిరణ్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### తిరుపతి అభివృద్ధిని చూసి
# ప్రజలు హర్షిస్తున్నారు
## - టిటిడి చైర్మన్ భూమన

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



ఆధ్యాత్మిక నగరంగా ఉన్న తిరుపతి మహా నగరాలకు దీటుగా అభివృద్ధి చెందడంతో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు హర్షిస్తున్నారని ఎమ్మెల్యే టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. నగరంలో నాలుగు ప్రాంతాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను, సుందరీకరణ పనులను గురువారం టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ నగరం మరింత అభివృద్ధి సాధించాలనే తపనతో ప్రజా ప్రతినిధులుగా తామంతా అధికారుల సహకారంతో పని చేస్తున్నామన్నారు. గడిచిన రెండు సంవత్సరాల ముందు తిరుపతి ఎలా వుంది, నేడు ఎలా వుందో అందరూ పరిశీలించాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్టులు, అండర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ చూస్తే నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో అర్థమవుతుందన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సహకారంతో, నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు, ముఖ్యంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ చొరవతో అందరూ సమిష్టిగా నగరాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. 33 లక్షలతో రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ కూడలి వద్ద నిర్మించిన సూర్య నమస్కారముల ప్రతిమలను, సుందరీకరణ పనులను, శ్రీనిధి రెసిడెన్సీ వద్ద 63.45 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డులు, మురికి కాలువలను అదేవిధంగా 40 లక్షలతో శ్రీనగర్ కాలనీ వద్ద నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవాల్లో ఆ వార్డుల కార్పొరేటర్లు తమ్ముడు గణేష్, ఈశ్వరీ, సునీత, అనీష్ రాయల్, బోకం అనీల్, కార్పొరేటర్లు ఆరణి సంధ్య, ఆధం రాధాకృష్ణ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్.పి.టి.సి వెంకటమునిరెడ్డి, చంద్ర, అనీల్, పడమటి కుమార్, తిమ్మారెడ్డి, తాళ్ళూరి ప్రసాద్, దేవదానం, జయచంద్ర, కుప్పయ్య పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాకారులకు జిల్లా ఒలింపిక్ సంఘం అభినందనలు

**తిరుపతి, మేజర్ న్యూస్:**



నగరంలోని శ్రీనివాస క్రీడా సముదాయంలో గురు వారం తిరుపతి జిల్లా ఒలింపిక్ సంఘం మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు యలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆ.శ్రీధర్, జిల్లా క్రీడా ధికారి సయ్యద్ సాహెబ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రాగుల హితేష్ ఈ నెల రెండవ తేదీ నుండి ఢిల్లీలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీలలో మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించగా, కె.శోభ గత నెల 21 నుండి 27 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో జరిగిన సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మన రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారన్నారు.భవిష్యత్తులో హితేష్,శోభ జాతీయ పోటీలలో మరింత రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు.మన జిల్లాలో జాతీయ స్థాయి క్రీడాకారులకు ఎటువంటి సహాయసహకారాలు అందించడానికైనా జిల్లా ఒలింపిక్ సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు. మరో అతిథి సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ తిరుపతిలో అన్ని రకాల క్రీడలకు కావాల్సిన సదుపాయాలు ఉన్నాయని, వాటిని తిరుపతివాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.హితేష్, శోభ జాతీయ పోటీలలో పాల్గొనడం చాలా సంతోషించ దగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ శిక్షకులు ఆది,బాక్సింగ్ శిక్షకులు కైలాష్, విజయమోహన్ రెడ్డి,ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న ముగియనున్న అధ్యయనోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలు జనవరి 5వ తేదీ శుక్రవారం ముగియనున్నాయి. గత ఏడాది డిసెంబర్ 12న వైకుంఠ ఏకాదశికి 11 రోజుల ముందుగా ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీ వైష్ణవ జీయంగార్లు ప్రతి రోజు గోష్ఠిగానం ద్వారా స్వామివారికి నివేదిస్తున్నారు. ఈ 25 రోజుల్లో ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను శ్రీవైష్ణవులు స్వామివారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో పారాయణం చేస్తున్నారు. అధ్యయనోత్సవాల్లో తొలి 11 రోజులను పగల్‌పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. కాగా, 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూఱ్రందాది జరిగాయి. 24వ రోజైన గురువారం శ్రీ వరాహస్వామివారి ఆలయంలో సాత్తుమొర నిర్వహించారు. 25వ రోజైన శుక్రవారం తణ్ణీరముదు ఉత్సవంతో ఈ అధ్యయనోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టీటీడీ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## షర్మిలతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం
**- కేంద్ర మాజీ మంత్రి చింత మోహన్**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:**




వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో పూర్వవైభవం రావడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరికను స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. తిరుపతిలోనే గురువారం స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చింతా మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించి టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు.వైఎస్ షర్మిల తన తండ్రి రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్‌ని విజయ పథంలో నడిపించడం ఖాయమని ఆనందం వ్యక్తం చేశారు. ఏపీకి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యర్లపల్లి గోపి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మించల తేజోవతి, శారద యాదవ్, ముని శోభ, పూతలపట్టు ప్రభాకర్, షేక్ జావిద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీలోకి వలసలు
**- స్వాగతించిన.. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**

పాకాల మండలం శంఖంపల్లి గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన 35 కుటుంబాలు వైఎస్ఆర్సీపీ లో చేరాయి. గురువారం తుమ్మలగుంటలో తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పనితీరుకు ఆకర్షితులమై వైఎస్ఆర్సీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలన కూడా ప్రజారంజకంగా ఉన్నట్లు తెలియజేశారు. టిడిపి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరిన వారిలో మురళి, బాలాజీ, రామారావు, శారద, వెంకటస్వామి, దొరస్వామి, కిషోర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శంఖంపల్లి పార్టీ ఇంఛార్జి లోకనాథ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు బోధన సమస్యల పరిష్కారానికి శిక్షణ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
ఉపాధ్యాయులు తమ పాఠశాల పరిధిలో తరగతి గదిలో ఎదుర్కొంటున్న బోధనా సమస్యల పరిష్కారానికి చర్యాత్మక పరిశోధన చక్కగా ఉపయోగపడుతుందని, ఈ పరిశోధన ఫలితాల ఆధారంగా బోధనను మెరుగుపరుచుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు కార్వేటినగరం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి శేఖర్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో ఆసక్తి కలిగి, నమోదు చేసుకున్న ఉపాధ్యాయులకు కార్వేటినగరం డైట్ కళాశాలలో చర్యాత్మక పరిశోధనపై జరుగుతున్న మూడు రోజుల కార్యశాలలో ఆయన చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి సి విజయేంద్రరావు గారితో కలిసి పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో తరగతి గదిబోధన, విద్యార్థుల హాజరు, డిజిటల్ వనరుల వినియోగం మొదలైన వాటిలో ఉపాధ్యాయులు పలు సమస్యలను



ఎదుర్కొంటారని వాటి పరిష్కారానికి చర్యాత్మక పరిశోధనను వినియోగించి, తాము సాధించిన ఫలితాలను నివేదిక తయారు చేయడం ద్వారా తమ అనుభవాలను భవిష్యత్తులో తాము ఇతర ఉపాధ్యాయులు వినియోగించుకోవచ్చని సూచించారు. చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు గారు మాట్లాడుతూ ఈ కార్యశాల ద్వారా ఉపాధ్యాయులు తమ నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో వినియోగించాలని మండల స్థాయిలో ఇతర ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. డైట్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ విద్యా సంవత్సరంలో చర్యాత్మక పరిశోధన కార్యక్రమాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో డైట్ కార్వేటినగరం ఆధ్వర్యంలో మాత్రమే నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమ నిర్వహణకు నిరంతరం దిశానిర్దేశం చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తాము నిర్వహించిన చర్యాత్మక పరిశోధన, వాటి ఫలితాలు, తమ అనుభవాల గురించి సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, పాల్ మనోజ్ కుమార్, డైట్ కళాశాల అధ్యాపకులు, చిత్తూరు జిల్లా పరిధి లోని పాఠశాలలో పనిచేసే 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## డైట్ ఆదర్శ పాఠశాల తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆవరణలో ఉన్న ఆదర్శ పాఠశాలలను తిరుపతి డాక్టర్ శేఖర్ చిత్తూరు విజయేందర్ రావు విద్యాశాఖ అధికారులు తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యాబోధన పరిశీలించి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జన సేన పార్టీలో చేరికలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:**
పలమనేరు నియోజకవర్గం రూరల్ మండలం పెంగరగుంట పంచాయతీ కొత్తిగుట్ట గ్రామం నుంచి శ్రీరాములు, హరీష్, రామ్మూర్తి, రాజేష్, నవీన్, సదాశివ, రాజు ,రమణ,మరియు వీ.కోట మండలం, తోటకనుమ చెందిన వైకాపా యువనాయకులు లతిన్ రెడ్డి అతని సన్నిహితులు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఇంటిఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు నాగరాజు మోతుకూరు, జన సేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పసుపులేటి దిలీప్ కండువా కప్పి గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్టు రాబోయే ఎన్నికలలో ఉమ్మడిజనసేన మరియు తెలుగుదేశం అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం ఇంఛార్జి చందు, పెద్దపంజాని మండలాధ్యక్షులు రంపాలా శివకుమార్, నాయకులు రమేష్, జగమర్ల పంచాయతీ ఇంచార్జ్ రవికుమార్, శన్ముగం, అయాజ్, హరి, సాంబ, సంజయ్, మాధవ, హరినాథ్, సోము, తరుణ్, హరినాథ్, నగేష్, మని తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి మహల్ ను పరిశీలించిన ఉమ్మడి జిల్లాల విద్యాశాఖ అధికారులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వే మేజర్ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న సంస్థాన కాలంలో నిర్మించిన లక్ష్మీ మహల్ ను శిధిలావస్థకు చేరుకోవడంతో చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర తిరుపతి విద్యాశాఖ అధికారి శేఖర్ అధికార బృందం పర్యవేక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి చొరవతో మహోన్నత చరిత్ర కలిగిన లక్ష్మీ మహళ్ ను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ కు అప్పజెప్పాలని, ఎప్పటినుండో మనం చేసిన ప్రయత్నాల ఫలితంగా, నేటికీ కార్యరూపం దాల్చింది. దాదాపుగా 5 సంవత్సరాల కష్టానికి ప్రతిఫలంగా దీనిపై సమగ్ర నివేదిక తయారు చేసి సంబంధిత ఆర్కియాలజీ అధికారులకు అందజేయడం కొరకు నేడు అధికారులు ప్రత్యక్ష పర్యటన చేశారు. దీనికి సానుకూలంగా పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ మరియు కార్వేటినగరం ప్రజలు హర్షం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ మాట్లాడుతూ అతి త్వరలో లక్ష్మీ మహల్ ను ఆర్కియాలజీ లో చేర్చుతామని తద్వారా ఈ పురాతన వార సప్త సంపదను భావితరాలకు అందజేసిన వాళ్ళ మవుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ పూర్వ విద్యార్థులు మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ , రాజశేఖర్, హేమాద్రి, శశిధర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా జనసేన



**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటినగరం పంచాయితీలోని చింతోపు, టికేయం పేట రాజుల కండ్రికి గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం ( భవిష్యత్తు గ్యారెంటీ ) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి హాజరయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి గ్రామస్తులను పలకరిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ గిరిజనులకు సముచితమైన స్థానం ఉంటుందని, వారి పురోభివృద్ధికి జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు జనసేన ఎల్లవేళలా అండగా ఉంటుందని, షణ్ముఖ వ్యూహంలో ప్రతి కులం, ప్రతి మతం, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందడం ఖాయమని తెలియజేశారు. ముఖ్యంగా నిరుద్యోగులకు, రైతులకు, విద్యార్థులకు, మహిళలకు సముచితమైన స్థానం ఉంటుందని తెలిపారు. గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి చెందడం ఖాయమని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు చూశారు, ఇప్పుడున్న అరాచక ప్రభుత్వాన్ని చూశారు, సరికొత్త ప్రజా ప్రభుత్వానికి చేయూతనిచ్చి, పవన్ కళ్యాణ్ కు ఒక అవకాశం ఇవ్వండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ నరేష్, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా కార్యక్రమం కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, ఎం ఎం విలాసం పంచాయతీ అధ్యక్షులు రుద్ర, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ కార్యదర్శి కోదండన్, పాలసముద్రం మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, కార్వేటినగరం టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు బాల వరదయ్య పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
యుటిఎఫ్ క్యాలెండర్ ను వెదురుకుప్పం మండల విద్యాశాఖ అధికారులు మహేశ్వరరావు, దామోదరంలు గురువారం ఆవిష్కరించారు. మండల కేంద్రమైన వెదురు కుప్పం ఎంఈఓ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయుల మధ్య ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ మహాద్భుతం అని వారు కొనియాడారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండల యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చారాలలో వై.యస్.ఆర్ ఆసరా కార్యక్రమం



**చౌడేపల్లి(మేజర్ న్యూస్)** : మండలం లోని చారాల గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు వైయస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటీసి దామోదర్ రాజు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గత ఏడాది ఎన్నికలు ఏప్రిల్ 11, 2019 నాటికి వివిధ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల కు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో నేరుగా డ్వాక్రా మహిళలకు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'వైఎస్సార్ ఆసరా' పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,71,302 లక్షల డ్వాక్రా సంఘాలకు చెందిన 87,74,674 లక్షల మహిళలకు ఆసరా పథకంలో ఆర్థిక సహాయం అందనుంది. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి,వెలుగు ఏ.పి.యం.నర్వత్తమ రెడ్డి,శెట్టిపేట సర్పంచ్ ఓబుల్ రెడ్డి,వై.కా.పా యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య ,వై.కా.పా నాయకులు రవికుమార్ ,పెద్దన్న,సంఘమిత్రలు సుబ్బలక్ష్మి,రమేష్ ,వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కూడా ఒకటి. సీఎం జగన్ తండ్రి వైఎస్సార్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పలు మార్పులు చేసి విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో దీన్ని మరింతగా లబ్దిదారుల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఆరోగ్య శ్రీ పథకంపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని వైసీపీ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. డిసెంబర్ 1నుండి ఏఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య శ్రీ పథకం పై అవగాహన కల్పించాలని ఆరోగ్యశ్రీ సిఇఓ డాక్టర్ వెంకటేశ్వర్ ఇవాళ ఆదేశించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు జనవరి 1నుండి జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి ఎఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ బ్రోచర్లను అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం చౌడేపల్లి మండలం నందు 5 జనవరి 2024 నుండి 17 మే 2024 జరుగునని, సంబంధిత సచివాలయాలలో ఆయా తేదిలలో కార్యక్రమాలు జరుగుతాయని, కావున రాష్ట్ర,జిల్లా,మండల చైర్మన్లు డైరెక్టర్లు, అందరు ఉపాధ్యక్షులు,మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, అందరు మండల స్థాయి అధికారులు,అందరు ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, అందరు వాలంటీర్లు, వార్డుమెంబర్లు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని చౌడేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ తెలియజేశారు.

## టీడీపీకి చెందిన 35 కుటుంబాలు వైసీపీలో చేరిక

**- పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన.తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**పాకాల, మేజర్ న్యూస్:** పాకాల మండలం శంఖంపల్లి గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన 35 కుటుంబాలు వైఎస్ఆర్సీపీ లో చేరారు. గురువారం తుమ్మలగుంటలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పనితీరుకు ఆకర్షితులమై వైఎస్ఆర్సీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలన కూడా ప్రజారంజకంగా ఉన్నట్లు తెలియజేశారు. టిడిపి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ లో చేరిన వారిలో మురళి, బాలాజీ , రామారావు, శారద, వెంకటస్వామి, దొరస్వామి, కిషోర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శంఖంపల్లి పార్టీ ఇంఛార్జి లోకనాధ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యానాది కాలనీకి రోడ్డు మంజూరు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**
ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన మాట పలమనేరు ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ చొరవతో పెద్దపంజాణి మండలంలోని కోగిలేరు యానాది కాలనీకి సీసీ రోడ్డు మంజూరైనట్లు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోకిలేరు యానాది కాలనీకి కోగిలేరు మెయిన్ రోడ్డు నుండి యానాది రోడ్డు మంజూరు చేయాలని విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే జీజీఎంపీ నిధులతో సీసీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు కోగిలేరు మెయిన్ రోడ్డు నుండి యానాది కాలనీ వరకు 415 మీటర్లు రూ.30లక్షలు జీజీఎంపీ నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు గురువారం జేసీబీతో సీసీ రోడ్డు నిర్మాణానికి మట్టి పనులు చేపట్టారు. త్వరలోనే సీసీ రోడ్డు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యానాది కాలనీకి రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే వెంకటేగౌడకు స్థానిక సర్పంచ్ రమేష్ బాబు, నాయకులు, గ్రామస్తులు, యానాదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్ రెడ్డి, వెంకటరెడ్డి, సుబ్రమణ్యం, కిట్టన్న, వాలంటీర్లు లోకేష్, లోకేశ్వరి పాల్గొన్నారు.

## అధికారులు విద్యుత్ దీపాలను వెలిగించండి

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:**
రామచంద్రపురం మండలం కేంద్రంలో ప్రధాని కుడలి నుంచి నడవలూరు వైపు వెళ్ళు ప్రధాన రహదారిపై విద్యుత్ వీధి దీపాలు గత రెండు నెలలుగా వెలగడం లేదు. ఈ రహదారిలో ప్రభుత్వ కార్యాలయాలు రక్షక పట్టణ నిలయం. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం. సింగల్ విండో కార్యాలయం. వెలుగు ఆఫీస్లు ఉన్నాయి. ఈ రహదారిలో నడవలూరు మార్గంలో వెళ్లి ప్రయాణికులు వీధి దీపాలు వెలగకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా పంచాయతీరాజ్ అధికారులు స్పందించి విద్యుత్ దీపాలను మరమ్మత్తులు చేయించి ఈ రోడ్డు మార్గంలో కాంతి వెలుగులు నింపాలని స్థానికులు, చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు.



# జగన్ పోకడలతోనే రాష్ట్రం నుంచి పరిశ్రమల పరార్

- పలమనేర్ మండలంలో మూడో రోజు కొనసాగిన ఇంటింటికి తెలుగుదేశం
- మాజీ మంత్రి అమర్ కు గ్రామ గ్రామాన ఘన స్వాగతం తెలియజేసిన గ్రామస్థులు
- వైకాపా నుంచి పలువురు తెదేపా, జనసేనలోకి చేరిక



**పలమనేరు మేజర్ న్యూస్**

జగన్ వింత పోకడలతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోగా ఉన్న పరిశ్రమలు పరారయ్యాయని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మండలంలోని పెంగరగుంట పంచాయతీ పరిధిలోని తావడపల్లి, జంగాలపల్లి,కోతి గుట్ట, పెంగరగుంట,చిన్నకుంట, ముసలిమడుగు, బండ మీద ఇండ్లు, ఏటిగడ్డ ఇండ్లు, ఇందిరా నగర్ లలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పెంగరగుంట మరియు ముసలిమడుగు గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జగన్ అనాలోచిత నిర్ణయాలు మరియు వింత పోకడల వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా నుంచి అమరరాజ కంపెనీ తెలంగాణకు తరలి వెళ్ళి అక్కడ పెట్టుబడులు పెడుతుండడాన్ని ఆయన గుర్తు చేశారు. భావితరాల భవిష్యత్తు బాగుపడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా చంద్రబాబును వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలా ఉండగా వి.కోట మండలం తోటకనుమ గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకులు లితిన్ మరియు వారి అనుచరులు మాజీ మంత్రి సమక్షంలో జనసేన పార్టీలో చేరగా వారికి ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పసుపులేటి దిలీప్ పార్టీ కండువాలను వేసి సాధారణంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికలలో అమర్నాథ్ రెడ్డి విజయానికి తామంతా కష్టపడి పని చేసి గెలిపే లక్ష్యంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మరోవైపు ముసలమడుగు గ్రామంలో పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి మాజీమంత్రి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్,సర్పంచ్ నక్షత్రయ్య, భువనేశ్వరమ్మ,. రామచంద్ర నాయకులు మల్లీశ్వర రెడ్డి, జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు,హరిబాబు ,గిరి, బాబు నాయుడు, వెంకటముని రెడ్డి మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు శివకుమారి, జనసేన మండల అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె నిర్మించేప్రసక్తే లేదు

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి నరసింహులు**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం భయభ్రాంతులు చేసిన మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె నిర్మించేప్రసక్తే లేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి నరసింహులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగనవాడి వర్కర్లు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఐ సి డి ఎస్ ఆఫీసు నందు అంగన్వాడీలు 24 రోజులు కూడా నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్వి నరసింహులు నిరసన దీక్ష శిబిరంను సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విధులు హాజరు కావాలని ప్రభుత్వం ఉద్యోగం తొలగించుతామని చెప్పిన మేము భయపడేది ప్రసక్తే లేదు మా సమస్యలు పరిష్కరించి దొరుకు సమ్మె విస్మ ర్మించలేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వడా గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధులు తొలగిస్తామని మంత్రి చెప్పడం సిగ్గుచేటు ఇటీవల కాలంలో పక్క రాష్ట్రం తమిళనాడు కూడా జరిగింది అప్పుడున్న ముఖ్యమంత్రి జయలలిత ఉద్యోగానికి తొలగిస్తామని కూడా తొలగించారు సుప్రీంకోర్టు వెంటనే సమ్మెలో ఉన్న వారిని తొలగించరాదని వెంటనే ఉద్యోగంలో తీసుకోవాలని సుప్రీంకోర్టు సంచలమైన తీర్పు ఇచ్చింది చేశారు. ఎఐయుటి సి శాంతి సిఐటియు పద్మ, లక్ష్మిలు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం 2019 న పాదయాత్రలో ఇచ్చిన మాట తెలంగాణ కంటే అదనపుగా జీతం ఇస్తామని చెప్పిన మాట ఏమిటి ప్రశ్నించారు. అంగన్వాడీలు నాలుగున్నర సంవత్సరం నుండి మన ముఖ్యమంత్రి మన అంగనవాడిని సమస్యలు తీరుస్తారని ఆశాభావం లో ఉన్నారని డిమాండ్ పరిష్కరించాలని 25 రోజులు ముందే ముఖ్యమంత్రి కి విన్నవించిన స్పందన లేకుండా పోవడం వలన సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ఈ నిరసనకి సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు గిరిధర్ గుప్తా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిఓబుల్ రాజు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి భువనేశ్వర కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌తో పాటు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్మినెంట్ చేసేంతవరకు సమ్మె విరమించేది లేదు

**- ప్రభుత్వానికి ఏఐటీయూసీ, సిఐటియు హెచ్చరిక**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు, తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా సమ్మె కొనసాగిస్తున్నారు అందులో భాగంగా పలమనేరు మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికులు ఇంజనీరింగ్ విభాగం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లనుసమస్యలను పరిష్కరించాలని సమ్మెను చేపట్టారు ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎం .సుబ్రహ్మణ్యం, పట్టణ కార్యదర్శి మంజునాథ్ బాబు, సిఐటియు పట్టణ అధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో మున్సిపాలిటీ ,మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఇంజనీరింగ్ విభాగం కార్మికులు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు సంబంధిత మంత్రికి తెలియజేసినప్పటికీ కూడా సమస్యను పరిష్కరించకపోగా సమ్మెను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప సమస్యను సానుకూలంగా పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించడాన్ని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి రోగాలు బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ఇలాంటి తరుణంలో ప్రభుత్వం వెంటనే రాష్ట్ర నాయకులను ఆహ్వానించి సమస్యను సామరస్య పూర్వకంగా చర్చించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల పడే ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు వెంకటేశురమేష్, బాబు, వాసు వెంకటరమణ, చిన్నారెడ్డి, గోపి, ఆనంద, సురేష్, అరుణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికల్లో మంత్రి పెద్దిరెడ్డిని ఆదరించండి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** జరగబోవు ఎన్నికల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ వెంకట మిథున్ రెడ్డి లను ప్రజలు ఆదరించాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన గురువారం రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో పెంచిన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి నేడు జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు తారు రోడ్లు, సీసీ రోడ్లు, త్రాగునీటి ట్యాంకులను నిర్మించామని తెలిపారు. గత టీడీపీ పాలనలో మండలంలో పెన్షన్ల పంపిణీ 48 లక్షలు ఖర్చు చేసేవారని, నేడు రూ.1.38 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నాడు టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీ సానుభూతిపరుల పెన్షన్లు తొలగించాలని ఆరోపించారు. ఇప్పుడు పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అలాగే రావాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలన్నారు. రాజంపేట ఎంపీగా వెంకట మిథున్ రెడ్డిని, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, వైస్ ఎంపీపీ లు విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, ఎంపీడీవో రాజేంద్ర, సర్పంచ్‌లు నాగిరెడ్డి, అన్సర్ బాషా, ఎంపీటీసీ రహీమాబీ, వైఎస్సార్సీపీ నాయకులు మదనమోహన్ రెడ్డి, కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, యుగంధర్ రెడ్డి, ఖాదర్ బాషా, శ్రీనాథ నాయుడు, సురేంద్ర నాయుడు, కరీముల్లా, భాస్కర్ రెడ్డి, కె.హరిక్రిష్టా రెడ్డి, రామనారాయణరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, బాలాజీ, సుబ్రమణ్యం, గెరిగ నాగరాజ, ప్రేమానందం, అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పి

**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :**

మండలం లోని పోలీస్టేషన్ ను జిల్లా ఎస్పి రిషాంత్ రెడ్డి ఐ.పి.యస్ గురువారం అకస్మిక తనిఖీ చేశారు.స్టేషన్ సిబ్బంది చే ముందుగా గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.స్టేషన్ ఆవరణం లో ఉన్న సీజ్ చేసిన ప్రాపర్టిని త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు.స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసుడైరీ ,విలేజ్ రోస్టర్,వివిధ క్రైమ్ రికార్డులను కుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటుగా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా కార్మికులు జిల్లా సదస్సు జయప్రదం చేయండి

## - ఏఐటి యూసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

తిరుపతి జిల్లా ఆశా వర్కర్లు జిల్లా మహాసభ విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి ఏఐటీయూసీ నాయకులు కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వతేదీ. ఆదివారం తిరుపతి. బైరాగి పట్టెడ గంధమనేని శివయ్య భవన్లో ఆశా కార్మికులు జిల్లా సదస్సు జరుగుతుందని దీనికి సంబంధించిన కరపత్రాలను శ్రీకాళహస్తి భాస్కర్ పేట పిహెచ్సిలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనామాల గురవయ్యలు మాట్లాడుతూ ఆశా కార్మికులు సమస్యలుపై చర్చించి రానున్న కాలంలో చేపట్టవలసిన కర్తవ్యాలను ఈ సదస్సులో చర్చించి నిర్ణయించడం జరుగుతుం దని అన్నారు. ప్రధానంగా ఆశా కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదని కనీసం 26 వేల రూపాయలు ఇవ్వాలని మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని సామాజిక భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సౌకర్యాలను ఆశా కార్మికులకు కల్పించాలని, జీతంలో సగభాగం పెన్షన్ గా ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఆశా కార్మికులకు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పది లక్షలు రూపాయలు చేయాలని డిఎంహెచ్ ఓ సంతకంతో ఆశా కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్‌ను పంపిణీ చేయాలని, సంక్షేమ పథకాలు అందరికీ వర్తింపజేసే విధంగా అర్హత కలిగిన ఆశాలకు అందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని, రికార్డ్స్ ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, ఆశాలకు కూడా పనివేళలు నిర్ణయించాలని, అనేక రకాల సమస్యలను ఆశా కార్మికులు ఎదుర్కొంటున్నారని ఆ ఆశా కార్మికుల సమస్యలపై జనవరి ఏడో తేదీ ఆదివారం తిరుపతి బైరాగి పట్టెడలో గల గంధ మనేని శివయ్య భవన్లో జిల్లా సదస్సును నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సును జయప్రదం చేయడం కోసం జిల్లాలో ఆశా కార్మికులు అంద రూ పాల్గొనాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శివకుమార్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైఎస్ మణి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ప్రేమ, నాయకులు సుమతి, మమత, రాణి, కృష్ణమ్మ, ఆశా కార్మికులు పాల్గొన్నారు.


ఆశా వర్కర్లు సమావేశంలో ఏఐటీయుసి నాయకులు

# తెలుగుదేశం పార్టీలో వార్డు వాలంటీర్లు

## - తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా కొండమిట్టలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లు సుబ్రహ్మణ్యం, పద్మావతి, 150 మంది వైసీపీ నాయకులకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు భారీ గజమాలను క్రేన్ ద్వారా వేసి మంగళ హారతులతో, పూలవర్షంతో స్వాగతం పలికారు,

500 వందల మందితో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం పండుగల జరిగింది. జోరు వర్షంలో సైతం ప్రచారం కొనసాగింది, ఈ రోజు శ్రీకాళహస్తి పట్టణం 23వ వార్డు పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ 23 వవార్డు అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ నాగ మల్లీ దుర్గ ప్రసాద్, యూనిట్ ఇన్చార్జి వినయ్, బూత్ ఇంచార్జ్ వజ్రం కిషోర్, వార్డు సభ్యులు బాలాజి, దండపని ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు, ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 23వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

# సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలలో
# ది స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారిచే గత నెలలో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ జనార్ధన్ రావు జె పవార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తమ స్కూల్ విద్యార్దులు సుమారు 36 మంది రెండవ లెవెల్ కి ఆర్హత సాధించారని అన్నారు. 5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో పాల్గొన్నారని, వారిలో సుమారు 18 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు అని అన్నారు. ఈ లాంటి జాతీయ స్థాయి విజ్ఞానశాస్త్రం పరీక్షలు వ్రాయడం వలన ఆ సబ్జెక్ట్ పై పట్టు సాధించవచ్చు అన్నారు. భవిష్యత్తులో విజ్ఞానశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎంఆర్ ఎంటర్ప్రైజెస్ అధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు - లోకేష్ రెడ్డి

**రేణిగుంట మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలో ఉన్న పలు ప్రముఖ కంపెనీలలో నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలను ఎం ఆర్ ఎంటర్ప్రైజెస్ అధ్వర్యంలో నేటి నుండి ఈ నెల తొమ్మిదో తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని లోకేష్ రెడ్డి గురువారము పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్మీడియట్ వయస్సు:19నుండి 25లోపల ఉన్న వారికి జీతం :12000/-నుండి 15000/- ఇస్తూ, బస్సు మరియు భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ నంబర్లను, 9704459538, 7975523308 సంప్రదిస్తూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బీసీల పక్షపాతి సిఎం జగన్

## - మీడియాతో మంత్రి వేణుగోపాల కృష్ణ



**రేణిగుంట, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో నీచ రాజకీయాలు చేయడం, కులాల మధ్య కుంపటి పెట్టడం కుటుంబం మధ్య చిచ్చు పెట్టడం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అని టీడీపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి చాటి చెప్పేలా టీడీపి పార్టీ స్థాపించారని, పక్క రాష్ట్రం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేస్తే ఇక్కడ తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సబబు అన్నారు. గురువారము గన్నవరం విమానాశ్రయం నుండి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న సమాచార శాఖ మంత్రి వేణుగోపాల కృష్ణ ఈ వాక్యాలు చేశారు.రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. సిఎం జగన్ బీసీల పక్షపాతి అని కొనియాడారు.

# మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించండి

## - ఏఐటీయూసీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు, ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గం కార్యదర్శి వైయస్ మణిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు జనమాల గురవయ్య , ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శివ, రొడ్డ గోపి, మోహన్ రెడ్డి, మురళి, హరి ,జాన్, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటీ దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు
విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు,
నారాయణవనం, కెవిబి పురం

# ఒలింపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయిలో జరిగిన ఐఎన్టిఎస్ఓ ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ చైతన్య విద్యార్థులు 277 మంది గెలుపొంది రెండవ లెవెల్ కు అర్హత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ రమాదేవి తెలిపారు. ఇంగ్లీష్, మాథ్స్ ,సైన్స్, జీకే, అర్థమెటిక్ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఏటీఎం సురేష్ అభినందించారు, ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రహ్మణ్యం ఇన్చార్యులు కల్ప,న భాను,జ్యోతి,ఏవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థిని..
# హాస్టల్ రూమ్ లో ఆత్మహత్య

**పలమనేరు మేజర్ న్యూస్**



పలమనేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్లో ఓ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది.శ్రీరంగరాజపురం మండలానికి చెందిన రసజ్ఞ (16) పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువు తోంది,గురువారం ఉదయం తోటి విద్యార్థులు కళాశాలకు వెళ్లగా హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది,గమనించిన సిబ్బంది హుటాహుటిన పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు, సంఘటనా ప్రాంతానికి చేరుకున్న డిఎస్పి సుధాకర్ రెడ్డి పరిస్థితిని సమీక్షించారు.సీఐ చంద్రశేఖర్ ఎస్ఐ సహదేవి మాట్లాడుతూ.., పాలిటెక్నిక్ కళాశాల నందు రసజ్ఞ అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకుని విచారించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించాము,తదుపరి దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెళ్ళడిస్తామన్నారు.

**పలమనేరు రూరల్**

## వైయస్ ఆర్ సిపి యువత అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి నియామకం

**పలమనేరు మేజర్ న్యూస్**



పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి పంచాయతీ కల్లాడు గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డిని పార్టీకి చేసిన సేవలు గుర్తించి పలమనేరు రూరల్ మండల యువత అధ్యక్షులుగా ఎమ్మెల్యే వెంకట గౌడ ఆధ్వర్యంలో బుధవారం ప్రకటించారు.ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే ఎన్ వెంకటే గౌడకు మరియుపార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరం కలిసికట్టుగా పనిచేసి 2024 లో ఎమ్మెల్యే గెలుపుకు మరియు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గెలుపుకు సర్వశక్తులా కష్టపడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులు,పంచాయితీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాణిపాకం వినాయకునికి రూ: 1 లక్ష విరాళం

**ఐరాల, (మేజర్ న్యూస్)**



కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టకి 1,00,116 రూపాయాలు ను గుంటూరు జిల్లా తెనాలికి చెందిన నాగరాజ కుమారి,కుటుంబ సమేతంగా కలిసి గురువారం విరాళంగా టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్ చేతులుమీదగా అందజేశారు. ఈ విరాళా దాతలకు. ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోనాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జయహో బిసి కార్యక్రమంలో తిరుపతి బీసీ నేతలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:**



విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జయహో బిసి కార్యక్రమానికి తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు హాజరయ్యారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన బిసి జయహో కార్యక్రమాన్ని టిడిపి అధినేత నారా చంద్రబాబునా యుడు ప్రారంభించి బీసీలకు భరోసా కల్పించడంతోపాటు వచ్చే ఎన్నికలలో బీసీలు ఎంత తెలుగుదేశం వైపు నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు మాజీ మంత్రి కొల్లు రవీంద్రను రాష్ట్ర టిడిపి బీసీ సాధికార కమిటీ సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్, గాండ్ల తెలుపుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు జగన్నాథం, టిడిపి తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, యువత నేత మధు, విజయలక్ష్మి, అశోక్, శంకర్, నాగరాజు లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# మళ్లీ జగనన్నే సీఎం..!

**నిబద్ధత, అంకితభావానికి నిలువుటద్దం బసవన్న**
**సామాన్యుడి పాదయాత్ర చరిత్రలో నిలుస్తుంది**
**తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**





**చంద్రగిరి, మేజర్ న్యూస్:**

సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా రాష్ట్రంలో ప్రజాపాలన చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో విజయదుంధుభి మోగించి మళ్లీ సీఎంగా బాధ్యతలు స్వీకరించడం ఖాయమని తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు.బసవరావు ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు చేపట్టిన పాదయాత్ర 801 కిలోమీటర్లు పూర్తి చేసుకుని గురువారం చంద్రగిరికి చేరుకుంది. ఈసందర్భంగా చంద్రగిరి వద్ద బసవరావు పాదయాత్రకు మోహిత్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. బసవరావుతో కలిసి పాదయాత్ర చేశారు. సుదీర్ఘ పాదయాత్రీకులను అభినందించారు. ఈసందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న మీద అభిమానంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకుని పార్టీ కోసం అలుపెరగని సైనికుడిలా పనిచేస్తున్న బసవరావు అంకితభావం, నిబద్ధత అందరికి ఆదర్శప్రాయమన్నారు. పేదరికంలో ఉండి కూడా వందల కిలోమీటర్లు దూరం నెలల తరబడి బసవన్న చేస్తున్న పాదయాత్ర చరిత్రలో నిలుస్తుందని అభినందించారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న బసవన్న లాంటి యోధుల వందలాది మంది పనిచేస్తున్నారని, వారి అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుటుంబాల్లో చిచ్చులు పెట్టినా రానున్నది జగనన్న ప్రభుత్వమే అన్నారు. పేదల కోసం నిరంతరం తపించే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడమే కాకుండా, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లోనూ 175 మంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను గెలిపించాలని ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు పిలుపునిచ్చారు. జగనన్న మీద అభిమానంతోనే తాను ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేస్తున్నామన్నారు.

## రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించండి

**మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు**

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:**



ఎస్ఆర్ పురం మండలం పిల్లారి కుప్పం పంచాయతీ పిల్లారి కుప్పం గ్రామం లో టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ బాబు సూరిటి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో వివరించి కరపత్రం పంచిపెట్టారు అభివృద్ధి జరగాలంటే బాబు రావాలి అని రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ శ్రీహరి రెడ్డి మునిరత్నం దేవరాజులు జగ్గయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నీతి, నిజాయితీ, నిబద్ధతకు పట్టం కట్టండి..

**- చంద్రగిరి అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వండి..**
**- టిడిపి మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి"**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**



నీతి, నిజాయితీ, నిబద్ధత గల తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇచ్చి అభివృద్ధికి పట్టం కట్టాలని టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి వ్యాఖ్యానించారు. ఆయనతోనే అవినీతి రహిత పాలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. లి'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఆమె చంద్రగిరి మండలం, నరసింగాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిలో 30 ఏళ్లు వెనుకపడిన చంద్రగిరిని గాడిలో పెట్టాలంటే ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని "పులివర్తి నాని"కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు పులివర్తి సుధారెడ్డి ఓటమి భయంతో దొడ్డి దారిలో అందలం ఎక్కాలని ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నాలుగున్నర ఏళ్లలో గుర్తుకు రాని నిరుద్యోగులు... ఎన్నికల సమయంలో జాబ్ మేళా పేరుతో మరో సారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇంత మంది నిరుద్యోగులు ఈ నాలుగున్నర ఏళ్లలో ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ హామీ ఇన్ని సంవత్సరాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ హయాంలో ఏర్పాటైన స్వయం సహాయక ఉపాధి కేంద్రాన్ని సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**- మాత శిశు సంరక్షణ పై వైద్యాధికారులకు ఉన్నతాధికారులు పలు సూచనలు**

**బుచ్చి నాయుడు కండ్రిగ,**
**మేజర్ న్యూస్:**



మండలంలోని గాజుల పెళ్లూరు, ఆలత్తూరు వెల్నెస్ సెంటర్లను తిరుపతి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్ డి పి హెచ్ ఎన్ ఓ ఇంచార్జ్, ప్రకాష్ మొదలుకున్న అధికారులు సందర్శించడమైనది. ఈ సందర్భంగా వారు పలు సూచనలు ఇచ్చారు. ఏ స్త్రీ జన్మనిస్తూ మరణించకూడదు ఏ శిశువు మరణించడానికి జన్మించకూడదు అనే ఆరోగ్య శాఖ లక్ష్యాన్ని నిజం చేయాలంటే వైద్య శాఖలో పని చేస్తున్నటువంటి సిబ్బంది ప్రజా ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తిరుపతి జిల్లా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివాకర్, సిహెచ్ఓ డీన్ వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఇంటి ఇంటికి**

## తెలుగు దేశం జనసేన కార్యక్రమం చేపట్టిన చల్లా రామచంద్ర రెడ్డి

**పగడాల రమణ**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

మొదటి రోజు పర్యటనలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం పుంగనూరు మండలం వనమాలధీనే పంచాయితీలో పర్యటించిన టీడీపి ఇంచార్జీ చల్లా రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి పగడాల రమణ ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. అని ఆ పార్టీ నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన మండల అధ్యక్షులు మాధవ్ రెడ్డి, విరూపాక్ష,జిల్లా పోగ్రామ్స్ కార్యదర్శి చైతన్య రాయల్, టౌన్ ప్రసిడెంట్ నరేష్ రాయల్, ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, బాలాజీ నాయక్,నాయకులు మురళి రాయల్, సుబ్బు, గని, రమేశ్,వెంకీలు పాల్గొన్నారు.

# వెల్లువెత్తిన ఆధరణ



**- సంక్షేమం మా అభిమతం.. అభివృద్ధి మా బాధ్యత : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**పాకాల మేజర్ న్యూస్:**

తుడా ఛైర్మెన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పాకాల మండలం దామలచెరువు పంచాయతీలో ఆధరణ వెల్లువెత్తింది. గురువారం చేపట్టిన గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రతి గడపలో ప్రజలు ఆత్మీయతను కనబరిచారు. కాబోయే ఎమ్మెల్యే అంటూ అభినందనలు, ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. మీ తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మా కుటుంబ సభ్యుడు.. ఆయన కుమారుడి బాధ్యత మాకు అప్పగించారు.. నిన్ను తప్పక ఎమ్మెల్యే చేసుకునే బాధ్యత మాపై ఉందని దామలచెరువు పంచాయతీ ప్రజలు స్పష్టం చేశారు. పెద్దలు ఆశీస్సులు అందించారు. పంచాయతీలో బజారు వీది, మౌలాలి పేట, మ్యాంగో నగర్, ఆజాద్ నగర్ లలో మోహిత్ రెడ్డి గడప గడపకు పర్యటించారు. సీఎం జగన్ పాలనకు మరో అవకాశం కల్పించాలని, సంక్షేమ పథకాలు నిరవధికంగా కొనసాగేలా ఆశీర్వదించాలని మోహిత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ.. బుక్ లెట్ ను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమాన్ని ప్రతి ఇంటా వివరించారు. వేసిన సీసీ రోడ్లను చూపుతూ.. చేసిన అభివృద్ధిని వివరించారు. గ్రామ గ్రామంలో ప్రజలు నిలువెత్తున మోహిత్ రెడ్డికి నీరాజనం పలికారు తండ్రికి మించిన అన్నయుడిగా మీరు ఉన్నారని దేవుడు మిమ్మల్ని తప్పకుండా నిలిపిస్తాడని ప్రజలు పలికారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.